

# 'కోరుకంటి' నాయకత్వంలో అభివృద్ధి



జ్యోతినగర్(రామగుండం) : సమావేశమైన బీఆర్‌ఎస్ నాయకులు

• మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 6: రామగుండం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత అన్నారు. రామగుండంలోని కార్పొరేటర్ నివాసంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ డివిజన్ సమావేశంలో వారు మాట్లాడారు. కౌశికహరి మంత్రి కేటీఆర్‌ను కలిసి సందర్భంలో రామగుండంలో చందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి కోరగా కౌశికహరి చందర్ గెలుపు కోసం మాట ఇచ్చారని, చందర్ గెలుపుతో రామగుండం మరింత అభివృద్ధి చెందుతున్నదన్నారు. రామగుండం జెన్కో కేంద్రం విస్తరణ, నిత్యం మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, మహిళల ఉపాధి కోసం పరిశ్రమ ఏర్పాటు, ఇతర సమస్యలపై మంత్రిని కౌశికహరి కోరినట్లు తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత మాట్లాడుతూ రామగుండంలో మరింత అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యేగా చందర్‌ను గెలిపించుకోవాలని డివిజన్ ప్రజలను కోరారు. ఇక్కడ ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు మాడిశెట్టి రవి, కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, గంగాప్రసాద్, ఇసంపల్లి తిరుపతి, మద్దికుంట శంకర్, కౌశిక భరత్, ముస్తాఫా, రాములుగౌడ్, సాంబశివరెడ్డి, దారాంగుల కుమార్, శిరంశెట్టి శ్రీనివాస్, కత్తెరమల్ల నర్సింగ్, శివరాత్రి గంగాధర్‌న సజ్జ, అల్లి గణేశ్, మాచర్ల నరేశ్, పెరుక శంకర్, ఉప్పరి లక్ష్మణ్, కుక్క సుమలత, మల్లంపల్లి అనసూర్య, నిర్మల నాయక్, బొనగిరి కుమార్ ఉన్నారు.

**బీఆర్‌ఎస్ బూత్ లెవెల్ సమావేశం**

రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు లక్ష్యంగా ఒకటో డివిజన్‌లో కార్పొరేటర్ ముదం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ బూత్‌లెవెల్ సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఇన్‌చార్జిలు ఇంటింటా ప్రచారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలను వివరించి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని తీర్మానించారు. ఇక్కడ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, డివిజన్ పర్యవేక్షకులు అల్లి గణేశ్, బూత్ కన్వీనర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

కోల్‌సిటీ, నవంబర్ 6: ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలోనే రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ అన్నారు.డివిజన్ పరిధిలోని విద్యానగర్, వినోభానగర్‌లో సోమవారం పార్టీ కార్యకర్తలు, మహిళలతో కలిసి గడప గడపకూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా పులేందర్ మాట్లాడారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వమే రామగుండం నియోజకవర్గానికి శ్రీరామ రక్ష అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా సీఎం కేసీఆర్‌కే మా ఓటు చెబుతున్నారన్నారు. 28వ డివిజన్ ప్రజలు 30 ఏళ్ల నీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎమ్మెల్యేగా చందర్ గెలిచిన తర్వాత సమస్య పరిష్కారమైందని చెప్పారు. రామగుండంను ఇంకా అభివృద్ధి చేయాలన్న ఎమ్మెల్యే చందర్ పట్టుదలను చూసే మంత్రి కేటీఆర్ దత్తత ప్రకటన చేశారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ భారీ ర్యాలీ**

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 6 : పట్టణంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. సోమవారంరాత్రి షిర్కే బస్టాండ్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయండి..చందర్‌ను గెలిపించండి అంటూ బీఆర్‌ఎస్ శ్రేణులు చేసిన నినాదాలతో కాలనీ మార్మోగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, మహిళా విభాగం అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్, కార్పొరేటర్లు బాదే అంజలీదేవీ, మందల కిషన్ రెడ్డి, సాగంటి శంకర్, టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలీ శ్రీనివాస్, జక్కుల దామోదర్‌రావు, ఎరవెల్లి గోపాల్‌రావు, దాసరి బాలరాజు,కటకం సతీష్, పరకాల ప్రశాంత్‌గౌడ్, కుమార్‌నాయక్, పులి రాకేష్, ముస్కుల అనిల్‌రెడ్డి, నాచగోని దశరథమ్‌గౌడ్, గూడెల్లి రాంచందర్, కందుల అనిల్, బుద్దార్థి బాపు తదితరులు పాల్గొన్నారు.



యైటింక్లయిన్ కాలనీ : ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోల్‌సిటీ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## రిటైర్డు కార్మికులకు ఆసరా పింఛన్‌కు కృషి



నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 6: సింగరేణి రిటైర్డు కార్మికులకు ఆసరా పింఛన్‌కు కృషి చేయ్యనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మార్కండయకాలనీలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలో రాగానే అర్హులైన వృద్ధులకు పింఛన్‌తో పాటు రూ. 3వేల కన్నా తక్కువ పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి కార్మికులకు పింఛన్ వర్తింపజేయాలని అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వాలు రూ.200 వరకు ఇచ్చిన పింఛన్ మొతాన్ని సీఎం కేసీఆర్ మానవీయకొణంలో ఆలోచించి రూ. 2016కు పెంచారన్నారు. రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి, బీఆర్‌ఎస్ కారుగుర్తుకు ఓటు వేయాని అభ్యర్థించారు.

### అధికార ప్రతినిధులుగా నియామకాలు

బీఆర్‌ఎస్ రామగుండం నియోజకవర్గ అధికార ప్రతిధులుగా పలువురిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు. బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధిగా బొబ్బిలి సతీశ్, మైనారిటీ సెల్ ప్రతినిధిగా హఫీజ్‌పాషా, ఎండీ గౌస్‌బేగ్, మైనారిటీ సెల్ యువజన విభాగం అధికార ప్రతినిధిగా సయ్యద్‌ని నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

### కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

జూలపల్లి, నవంబర్ 6 : కుమ్మరికుంట, పెద్దాపూర్, కోనరావుపేటలో జూలపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సీఈవో గీస సురేశ్ పేర్కొన్నారు. దళారులను ఆశ్రయించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలని సూచించారు. రైతుల బ్యాంక్ ఖాతాలో ధాన్యం డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

# సీఎం కేసీఆర్‌తోనే కారుణ్య నియామకాలు

గోదావరిఖని, నవంబర్ 6: ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సింగరేణిలో కారుణ్య నియామకాలు జరిగాయని, ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలని బీఆర్‌ఎస్ రామగుండం నియోజకవర్గ అధికార ప్రతినిధులు పర్లపల్లి రవి, మాదాసు రామ్మూర్తి, చల్లగురుగుల మొగిళి, దాసరి ఎల్లయ్య, నడిపెల్లి మురళీధర్‌రావు అన్నారు. పట్టణ ప్రధాన చౌరస్తాలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సోమవాం వారు మాట్లాడారు. 1992లో పీవీ నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక విధానాలతో సింగరేణి సంస్థలో యాంత్రీకరణ ఓపెన్‌కాస్టులు వచ్చాయన్నారు. నూతన ఆర్థిక విధానాల ద్వారా కార్మికల సంఖ్య గణనీయంగా తగ్గించే ప్రక్రియ అప్పుడే ప్రారంభమైందన్నారు. రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ బీఆర్‌ఎస్‌తో సింగరేణిలో ఓపెన్‌కాస్టులు వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నాడు నిర్ధేశించిన ప్రణాళిక ప్రకారం 2025 సంవత్సరానికి సింగరేణిలో కేవలం 20వేల మంది కార్మికులు ఉండే విధంగాప్రణాళికలు చేశారని, తెలంగాణ ఏర్పాటుతో సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి కార్మికు సంఖ్య తగ్గకుండా కారుణ్య నియామకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. నేడు 20వేల పై చిలుకు కొత్త ఉద్యోగులు చేరారని వివరించారు. వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చే మక్కాన్‌సింగ్ అనంతరం హైదరాబాద్‌కు వెళ్తాడని, వలసవాదులకు ఈ ప్రాతంపై అవగాహన లేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న నాయకులు

## ఓటు హక్కుపై అవగాహన

జ్యోతినగర్, నవంబర్ 6: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ పట్టణంలో కళాజాతర ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన జరిగింది. చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులు పట్టణంలోని నర్రశాలపల్లి, మల్కాపూర్, నర్సింగపూర్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఓటు ప్రాధాన్యతపై కళాకారులు ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక్కడ రామగుండం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూపరాణి, మెప్మా, మున్సిపల్ సిబ్బంది , ఆర్పీలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.



గేయాలు ఆలపిస్తున్న కళాకారులు

## సన్మానం

ముత్తారం, నవంబర్ 6: కేశన్‌పల్లిలో మున్నూరుకాపు సంఘం సభ్యులను బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షుడు నూనే కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామగళ్ల పోసాని మధుకర్, ఉప సర్పంచ్ తాత బాలు స్వప్న, సింగిల్ విండో డైరెక్టర్ గిరి విరేందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఉల్లంఘనపై చర్యలు

జ్యోతినగర్, నవంబర్ 6: గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలకు చెందిన అవుట్ సోర్సింగ్ సిబ్బంది సెక్యూరిటీ సాఫ్, శానిటేషన్ సూపర్‌వైజర్‌పై ఎన్నికల ఉల్లంఘన చర్యలు తీసుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఫేక్ ఐడీ కార్డ్స్‌తో స్థానిక రాజకీయ పార్టీకి ఓటు వేయాలని వివిధ మాధ్యమాల ద్వారా రీల్స్ చేస్తున్న వీడియాను పోస్ట్ చేశారని వివరించారు. దీంతో వారిని విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేసినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి సాయం

ధర్మారం,నవంబర్6: ధర్మారంలోని ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్ అతని తమ్ముడు ద్యాగేటి ప్రవీణ్ యాదవ్ పేరిట ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మండల కేంద్రంలోని గణేష్ నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన నూనె సాయిలు రెండు వారాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతని భార్య శారద అనాథ మారి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నది. ఆమె దీన స్థితిని తెలుసుకున్న ఉదయ్ యాదవ్ స్పందించారు. ఉదయ్ యాదవ్ తండ్రి కొమురయ్య యాదవ్ బాధితురాలు శారదకు సోమవారం అందించారు. సాయం చేసిన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్ యాదవ్, అతని తండ్రి కొమురయ్యకు శారద కృతజ్ఞతలు తెలిపారు.